# విజయతార.

భిక్కిన వెంకటనారాయణ.

చంద్రికుమార్ మంచి తెలివైనవాడు. కాలేజీలో బి. ఎ. సీనియర్ చదువుతున్నాడు. చదువునందు ఉపాధ్యాయులకంటె మిన్నయై ఉపాధ్యాయుల మన్ననలకు పాత్రుడై వ్యాయామక్రీడలయందు మిక్కిలి నిపుణుడై గౌరవప్రతిష్ఠలతో కాలక్షేపం చేస్తున్నాడు. చంద్రుడు విద్యాభ్యాసమునకు ప్రవేశించినది మొదలు ప్రతివత్సరము మొదటితరగతిలో ఉత్తీర్ణుడగుచు బహుమానములనందుచుండువాడు. తదనుకూలముగా చక్కని వన్నె రూపముకూడా అతనిలో అమరివుంది. గర్వమనేది యేలా వుంటుందో అతడెఱుఁగడు. ఎప్పుడు చూచినా రొజ్జైనవాని కెంపెదవులపైన లేతనవ్వు తాండవమాడుతూ ముఖము ముద్దులు మూటగట్టుచున్నట్లుంటుంది.

అతని నివాసమునకు కాలేజీ మూడు ఫర్లాంగుల దూరముంటుంది. అతడు రోజూ కాలేజీకి బండిమీద వెడుతూవుండేవాడు. (Dover street) డోవర్ స్ట్రీటులో కాలేజీ తెలుఁగుపండితుడు మళయాళశాస్త్రి బంగాళావుంది. అంటే అది చంద్రికుమార్ యింటికి దాదాపు ఫర్లాంగుదూరంలో వుంది. తాను కాలేజీకి వెళ్లేటప్పుడు చంద్రుడు అక్కడ బండిఆపి గురువుగార్ని బండిలోకూర్చుండబెట్టుకొని చివరకు తాను కూర్చుండి కాలేజీకిచేరుకునేవాడు. తిరిగి వచ్చేటప్పుడు కూడా ఆయన్ని యింటిదగ్గిరదింపి సాయంకాలం యింటికి చేరుకొనేవాడు.

చంద్రికుమారుని బండిచప్పుడు వినిపించబడగానే తారాకుమారి మెఱుపుతీగలాగ గుమ్మంలో ప్రత్యక్షమయ్యేది. తనభర్త, ఆ యువకుఁడు, బండిమీదవెడుతుంటే ఆతని చిరునగవుకు జెల్ది బండి కనుచూపుమేర దాటిపోయాక లోపలికి చక్కాపొయ్యేది.

తార మళయాళశాస్త్రి మూడవపెళ్లి పెళ్ళాం. కొంతవరకూ యింగ్లీషు చదువుకున్నరకం. దాదాపు పదునైదేళ్ళుంటాయి చక్కనిముక్క. తార టాయిలెట్టు ముగిసి డ్రెస్ చేసుకుని వీధిగుమ్మంలో నిలిచి క్రీగంటిపరిహాసం చేస్తూవుంటే జడదారికూడా పెడదారి తొక్కాల్సిందే. చంద్రుణ్ణి చూచినపుడల్లా తారమనస్సకోవిధంగా వుండేది. రాను, రాను, అతనికేసి చూచి నవ్వడం, కళ్ళతో కొత్తభాషలో యేకో సంభాషించడం, 'యీవేళ కాలేజీకి పొద్దుపోలేదా? చంద్రా! యింకా టయిముకాలేదా?', అని యేకోవిధంగా పలుకరించి అతడు చెప్పే సమాధానాలు వింటూవుండటం, మొదలుపెట్టింది. ఒక్కొక్కప్పుడు తన భర్తయింట్లో పుస్తకాలూ అవీ తీసుకొంటూంటే 'చంద్రా! నీకు పెళ్ళయిందా? పడకటింటిముచ్చట్లు, దాంపత్యధర్మాలు, పతిపత్నులకుతూహలరహస్యాలు యెప్పుడైనా చదివేవా? పిల్ల నాఅంత అందంగా చాలాగవుంటే నచ్చుతుందా?' అంటూ యేమేమో ప్రశ్నించి 'లేదు, కాదు, అవును' అనే అతని సమాధానాలు విని మురిసిపొయ్యేది. చంద్రుఁడామెహృదయభావం గ్రహించాడంటారా? ఏమో పైకిమాత్రం గ్రహించినవాడిలాగ కనబడడు. తారకు అతణ్ణి చూడకపోతే మనస్సంతా యేకో కలతతోను ఆవేదనతోను, నిండిపొయ్యేది. కుంటరిదేవుఁడైన మన్మధుడికీ సమయంచిక్కింది అతఁడూరికే ఆమెపైన యెడతెరపిలేకుండా కుసుమాస్త్రాలు కురిపించడం మొదలెట్టాడు. ఆమె తాళలేకుండావుంది. పాపం!

చంద్రికుమారునడిగి చదువుకోవడానికేదో పుస్తకం తీసుకోవడం, తిరిగి యిస్తూవుండడం తారకభ్యాసముంది. ఒకరోజున 'యీనవల చాలాబాగుందినుమా! వదలాలని బుద్ధిలేకపోయింది!' అంటూ ఒకనవల అతనిచేతికిచ్చింది. ఆరోజు రాత్రి చంద్రికుమార్ తనగదిలో దీపంవెలుగున కూర్చుండి ఆయాపుస్తకాలలోని పాఠాలుచదివి తర్వాత ఆనవల తీశాడు చదువుదామని. తెరచేటప్పటికల్లా వొక యువకునికోసం వొక యువతి పరితపిస్తూన్నట్లు వర్ణించబడినభాగం, యీవైపు పేజీలోనూ, ఆవైపు పేజీలోనూ కనబడింది. ఆపేజీలనడుమనుండి వొక కాగితపుమడత క్రిందకు జారింది. అదేమిటో అని తీసి వెలుతురులో చూచాడు. అందులో ముత్యాలుకూర్చినట్లు ముద్దులొలుకుతూన్న అక్షరపంక్తులలో యీలాగున వ్రాసివుంది.

అందగాడా! నామనస్సులో యేకోవింతమార్పు కలిగింది. నీవు నాజ్ఞప్తికివచ్చినపుడెల్ల మేల్కొలుపఁబడిన నూతన ప్రేమతో నాహృదయంస్పందిస్తోంది ఏవో వివిధ భావాలు మాటిమాటికి ఆవిర్భవిస్తున్నాయి. నీవు యీమాత్రం గ్రహించలేనంత ముగ్ధుడవు కావు ప్రతిరోజున నీవుదొరికినపుడెల్ల చూపులతోను, నవ్వులతోను, మాటలతోను, నాహృదయం నీకు విప్పిచూపించుచునే యున్నాను. పిచ్చివాడా! ఇంకా అర్థంచేసుకోలేవూ? తెలిసివుండీకూడా, యిష్టంలేకనో, సమయంకోసం యెదురుచూస్తూనో, నీభావం నాకు తెలియనివ్వావుకావు. నీసుకుమారమైన దేహంలో కోమలహృదయము మున్నదని

రే నాతలంపు. కేవలనిట్టూర్పులతో కాలం వెళ్ళించడం కష్టంగా వుంది. నీవు చంద్రుడవు నేను తారను, నీవు కమలబాంధవుడవు నేను పద్మినీకాంతను ఈనూరయినా నా హృదయాభిప్రాయం నీకు తెలిసిందా? నీకోసం నేను తో పులకాటపడుతూ నీ ప్రేమకోసం నిరీక్షిస్తున్నాను. తర్వాతనీదయ

తారాకుమారి.

ఇది చదివేటప్పటికల్లా చంద్రకుమార్ నిలువునా నీరైపోయాడు. అతని మనస్సంతా అల్లకల్లోలమయిపోయింది. 'అబ్బా! ఎంతసాహసం!' అన్నాడు ఆలోచనా సముద్రంలో యీదులాడుతూ దరిచేరలేక ఆకెరటాల మధ్య గిజగిజలాడుతున్నాడు. మెల్లగా శయ్యపై చేరుకున్నాడు.

'తార సుందరియే! అయితేనేం? పరస్త్రీ! అందులోనూ గురుపత్ని! ఆమె కేలాటికోరికగలిగింది? ముందు వెనుకలు కొంచమైనా యోచించింది కాదు. నామనస్సేలాటిదో కనిపెట్టింది కాదు. గౌరవభంగం! పాపహేతువు! యీ కోర్కె- యెవరైనా వింటే యేమంటారు? ప్రేమపాశాన్ని నామీద నిరంకుశంగా విసిరేసింది కాని ఆరజ్జువు తెగిపోతుందేమోనని సంకోచించింది కాదు. ఇప్పుడేమనివ్రాస్తే బాగుంటుంది?' అంటూ అనంతమైన ఆలోచనలతో క్రమంగా నిద్రాదేవి వొడిలో చేరుకున్నాడు



ఉదయమే లేచాడు. తార వ్రాసిన లేఖలోని ప్రతిఅక్షరమూ అతడిమనసులో చేతాళింపు మాటిమాటికీ గోచరిస్తోంది. తుదకు సమాధానంవ్రాసి యేలాగో అందించాడు.

గురుపత్నీ!

నీవంటి ఆడుదిలాగున వ్రాయడం చాలాతప్పని నా అభిప్రాయం. కోరరానికోరికను కోరినావు. నీవు మగవాలివి నేను పరపురుషుడను. భార్యకు భర్తతోడిదే లోకం. నాకీఉత్తరం ఆశ్చర్యమూ విచారమూ కలిగించింది. నీబుద్ధిమరల్చుకో నన్ను క్షమించు.

చంద్రకుమార్

అని చదివేటప్పటికి తార గుండెల్లో రాయిపడినట్టయింది. ఒంటినిండా తేళ్లు ప్రాకినట్టయింది. తల గిర్రునతిరిగింది కళ్ళనుంచి కన్నీళ్ళుకాల్వలై కారినాయి. మనస్సు చిక్కబట్టుకోలేకపోయింది. 'ఎదటపడి మాటాడితే బాగుంటుందేమో? అప్పుడూ లొంగకపోతాడా?' అని ఎవరో అన్నట్లయింది. పాపమామె తహతహలాడిపోతోంది.

* * *

విజయదశమి పండుగలకు కాలేజీ మూసేశారు. సెలవుల్లో ఒకరోజు చంద్రకుమారుడొక్కడొంటిగా ఉద్యానవనంలో శిలావేదికపైన కూర్చుండి చదువుతూవున్న పుస్తకం మూసి క్రిందవుంచి, క్రుంకుతూవున్న సూర్యుని లేయెండ కిరణాలచేత ఎఱ్ఱగా జేగురురంగు పూసినట్టున్న పశ్చిమాకాశంకేసి చూస్తున్నాడు. పుష్పించినచెట్లనుండి బయలుదేరిన గాలి కమ్మనివాసనలతో చల్లగా వీస్తోంది. చంద్రుడు చంద్రికతో కలసి ఆకాశవీధిని షికారులు చేయబోతున్నాడు. పూలతోటలోనున్న కొలనులోని కలువ కన్నియలు నిద్రమత్తు కొంచెం కొంచెం వొదులుతూంది

వెనకవైపునుండి వొకఅందకత్తె చంద్రకుమారుని కళ్లు ముఖము మృదువైన తనచేతులతో కప్పింది అతను తనచేతులతో ఆమెచేతులను తడిమిచూశాడు ఇంకేముంది? ఆమెకంకణములు, లేతచిగురుటాకులవంటి మృదువైన ఆమెచేతులు తన చేతికి తగలడంతడవుగా అతనివొళ్లు ఝల్లుమంది. శరీరమూ పాదమస్తకమూ వణికిపోయింది.

'నువ్వెవరో పోల్చలేను. చేతులుతియ్యి' అన్నాడు.

తార తనచేతులు మెల్లగాతప్పించి 'నన్ను పోల్చలేకుండా వున్నావా? నేను నీప్రేమపుంజాన్ని. నాకేసి వొక్కమాటు చూడు' అంటూ కిలకిలనవ్వింది.

అతడామెకేసి తేరిపారజూచాడు. కొయ్యబారిపోయాడు. ఏమీతోచింది కాదతనికి. దగ్గుత్తికతో 'అమ్మా! నీవీలాటిసాహసంచెయ్యవచ్చునా?' అన్నాడు.

'ఎంతబాగా మాట్లాడుతున్నావు! ఈసంబోధన వదమెక్కడ నేర్చుకున్నావు? నేను నీకమ్మనా? అమ్మనై యేంచెయ్యను? ఇదివరకే నాహృదయము, శరీరము, నీకర్పించాను. నీవు స్వీకరించడమే తరువాయి. నేనునీకంటె పెద్దదాననుకున్నావా? తుమ్మెదరెక్కలవంటి నాకేశపాశం నీకంటికి నెరిసినట్లు కనబడుతోన్నదా?'

'నీవు గురుపత్నివి. గురుతల్పగమనానికి నామనస్సొప్పదు. నీవు అధర్మకార్యానికి పాల్పడుతున్నావు. ఇప్పుడెవరైనా చూస్తే యేమంటారు. నీభర్తయేమనుకుంటాడు? దయయుంచి కొంచెంయోచించు'

తార అతనిదగ్గిరకేసి చూస్తుంది. కొంచెందూరముగా జరిగినాడతడు. మళ్లీకొంచెందగ్గరగాచేరి తార తామరతూడులాటి తన బాహువు నాతనిమెడపైనవేసి పెదవి తనవైపునకులాగుచు 'ఏమంటావు ప్రియులు! చందురా! అనుకూల దాంపత్యమంటారు! అంతేనా! అంటేమన కేమికష్టం?' అంది.

చంద్రుడు మౌనంగా చూస్తున్నాడు. ఒకమారు వుస్సుమన్నాడు.

'ఏం? మాటాడవేం? నీఏడాదివలపే నన్నిక్కడకు రప్పించింది. నాసౌందర్యాన్ని, హృదయాన్ని లావణ్యజలంతో నీకు ధారపోస్తూంటే వద్దనడంన్యాయమా? పాలలాగ పొంగిపోతూవున్న నాప్రణయరక్తిని, నాపడుచు ప్రాయాన్ని చూస్తే నీమనస్సైనా చలించడంలేదూ? ఎంతగట్టిహృదయం? అన్నది మగువ.

'అబ్బబ్బా! ఈయపరిస్తుతప్రసంగం మానవెందుకు? నాకు మతిపోతోంది! ఇంటికిపో!' అన్నాడు కాని వొకవిధమైన మోహనవికారమాతని అవయవములన్నిటియందును విద్యుచ్ఛక్తిలాగ వ్యాపించింది.

'నేను వెళ్ళను. వెళ్ళలేను. నాకు ప్రియమైనవస్తువును విడిచి నేను వెళ్ళగలనా? మావాళ్ళు ఆలాచేయడానికి సాహసిస్తారేమో? నీకు నేను పూర్తిగా వశీభూతనైపోయాను చంద్రిక నాహ్వానించడానికి వెన్నెలపులుగు భయపడుతోందా? నాసౌందర్యచంద్రిక నను ధవించడానికి నీకెందుకీభయం?'

చంద్రునిమనస్సులోని బింకం సగానికిపైగా సడ

లిపోయింది. ముందు వెనుకల కుర్తావేలూసతోంది మన
స్సు 'ఏ సౌందర్యాన్ని నీవు రక్షింపన్పించు, నీవు చరించేది న్యాయపథం కాదు''

ఏమన్నావు? న్యాయపథం కాదా? నెరసిన జుట్టుకి వల్లరంగు పులుముకొని బడికి వయగ త్తేండికునతో సరసమెఱుగని ధాండస్సునితో, శరీరబింకం సన్నగిల్లిన శాస్త్రీతో, సుఖమంటె యేమిటో యెఱుంగకుండా పడివుండటం న్యాయపథం కాబోలును? పురుషులకే గాని స్త్రీలకు కావలసిన సుఖమూ స్వతంత్రియూ అక్కరలేదనుకున్నావా? పురుషుండెన్ని పెళ్ళిళ్ళయినా చేసుకోవచ్చునా? భార్యనువిడిచి వేరొకదాన్ని చేపట్టుయుండవచ్చునా- యౌవ్వనవతి ముసలిమగనితో సుఖము లేక తన యీడుకు జోడైన పురుషుని కోరుకోవటం తప్పంటావా? నేను బాలికనై ముక్కుపచ్చలారకుండా అజ్ఞానావస్థలోవుండగా నాతలిదండ్రులు కట్టబెట్టిన వృద్ధమొగుడ్ని ప్రేమించి నాసహజసౌందర్య లీలలకి ప్రతిబంధకమేర్పరిచే నియమాలూ, ఆచ్చటలూ, ముచ్చటలూ, వేడుకలూ, భోంగవాలు, మర్యాదలూ, సుఖానుభవాలు అంటే యేమిటో యెఱుంగకుండా పడివుండడం న్యాయపథంగా తోచిందా నీకు? నాకీ దాస్యశృంఖలకు బంధింపబడడం న్యాయమంటావా? ఏ తలాగానైవ్వేళ? ఎక్కడ సెక్షన్ మిట్టవేదాంతం నారాజా? మీ తెలుగుసంఘీయుల దూరంలో తేవం. వారందరిలో జాలనకూరాదు. దొరికిన సమయం వృథా చేసుకొని తర్వాత విచారిస్తే లాభమేముంది? స్త్రీజన సహజమైన సిగ్గు బిగ్గిదేనుకుని విన్నవించుకుంటున్నాను. ఈ వనలక్ష్మీసాక్షిగా నాహృదయం నీకర్పిస్తున్నాను. అంటూ ఆమె అతడ్ని తన బాహువులతో మజోరిగట్టిగా అదిమిపట్టి లేతసూర్యబింబం వంటి అతని మృదువైన చెక్కిలి మీద ప్రేమతత్పరమైన ముద్రితమయిన ముద్దొకటి ముచ్చటగా ముద్రించింది.

రామ! రామ!! అప్పటివరకూ వున్న చంద్రికమాయని శీతలన్ని రేమైపోయాయి? అమృతస్యందలోనే యీలా మారిపోయిందేం? మారదూ. మారకేంచేస్తుంది? ఈరోజేమైనా శ్రీకృష్ణుడా వ్యాసుడా! అందులకే నేవొక కవి "అతివలచూడగన్న జాలిపొందడొక్క కంటకుండైన!" అన్నాడు. ఏమైతేనేమి? చంద్రికమూర్ఛం బాడామె లొంగిపోయి అనంతమైన అనురాగపాశం చేత కట్టుబడిపోయాడు.

నీమీద నాకు ప్రేమలేకపోలేదు. లేకపోయినా యిప్పుడు కలిగింది. నీ ప్రేమ యేలాటిదో తెలుసుకుందామని యింతదూరం మాటాడేను. నన్ను క్షమించు? అంటూ ఆమెచెక్కిలినొక్కి ముద్దాడెను.

అబ్బా! నన్నెంత వేపేశావు! ఏలాటి నాటకమాడించావు! ఎట్టి విపరీతచర్యలు చేశావు! నాహృదయం తటతట యేలాగునకొట్టుకుంటూన్నదో చూడు!''

ఇక్కడకాదు, ఆపూలపొదరింటిలోనికి పద. ఏలాగున కొట్టుకుంటూన్నది చూస్తాను.' అన్నాడు' నవ్వుతూ

ఆయిద్దరూ కోనచక్కని విశాలమైన లతాగృహంబులో చేరుకుని వొండొరుల కౌగిళ్ళలో చిక్కుకున్నారు. వనదేవతలు చల్లిన సుగంధాక్షతలవలె వారిశిరస్సులపైన పుష్పకేసరాలు జలజలరాలినాయి. తోటనిండా సువాసన అధికమైంది. ఆకాశంమీదవున్న చంద్రికా యీ చంద్రికకూడా తనకునవలె యే దైవమచ్చ దాపురమవుతుందేమో అనుకుంటూ మబ్బుమాటు కెళ్లిపోయాడు. మూలల యేమనుకున్నాడో కాని వారిద్దరి హృదయాలూ కలిసేటప్పటికి చటుక్కున పైకివచ్చి పకపకనవ్వుతూ ఆనందించేను, చంద్రికచెక్కిలి ప్రకాశవంతమైంది

* * *

# చంద్రముఖి గర్వభంగము.

నగరిపురము చిట్టెమ్మలుసతి.

శ్రీరామమొదలు చిత్తగింపువరకు ద్వాపరంలో నారదుడులేనిది సాధారణంగా యేగర్వభంగముకాలేదు. సత్యభామ గర్వభంగానికి పూర్తిగా తానే కారణమయ్యాడు. యీలాగే ప్రతిగర్వభంగానికి పూర్తిగా తానులేకపోయినా సరాసరి అతడు పాదంపెట్టనిది జరుగలేదనే చెప్పాలి. ఒకనాడు నారదుడు అక్కడక్కడ తగ్గిల్లులు వెలిగిస్తూ బయలుదేరి ద్వారకానగరానికి దయచే